పెద్ద కథ

# నిరపరాధి

—ఎన్. ఆర్. శేషుబాబు

(గతసంచిక తరువాయి)

ఎప్పటికైనా నిజం చెప్పక తప్పదు. కానీ శంకర్ జానకిని ప్రేమిస్తున్నట్లు తనకు చూచాయగా కూడ తెలియదు అత నెన్నడూ అలా ప్రవర్తించనూ లేదు. కేవలం మిత్రుడిగా, ఆప్తుడిగానే శంకర్ తన చుట్టూ తిరిగాడు. కాదు తనతో స్నేహం చేశాడు కనీసం జానకి కూడ అతని యెడల ఉన్న అభిప్రాయాన్నెప్పుడూ చెప్పలేదు. అసలు జానక్కి శంకర్ మీద మంచి అభిప్రాయంకూడ లేదు అటువంటప్పుడు అతన్నెలా ప్రేమించగలదు, శంకర్ కేవలం తను ప్రేమించాడు. గానీ, జానకి మనస్సెటు మొగ్గుతుందో కూడ గ్రహించలేక పోయాడు, ప్చ్... అయినా ఇక లాభం లేదు. చెప్పక తప్పదు, దృఢంగా నిశ్చయించు కున్నాడు గట్టిగా వూపిరి పీల్చాడు, ఎదురుగా శంకర్ ఆతృత నిండిన కళ్ళతో తన్నే తదేకంగా చూస్తున్నాడు గొంతు సవరించి కొన్నాడు సత్యం. శంకర్ సర్దుకొని కూర్చున్నాడు.

"శంకర్, జానకి ఎవర్నో ప్రేమించిందట" గొంతు జీరబోయింది.

"సత్యం, నిజమా" పిడుగు పడ్డట్లరచాడు శంకర్.

నిజమేరా, నిన్ను నమ్మించాలని కాదు నచ్చజెప్ప బోయాడు.

అయితే నువ్వా అంగీకరించావన్న మాట్ల ఇక ఆశించాల్సిందేమీ లేనట్లుందా స్వరం.

అంత కంటే నేనేం చేయగలనురా శంకర్. జానకి మనస్ఫూర్తిగా అతన్నే కోరుకుంటోంది. వాళ్ళిద్దర్ని నొప్పించడం నాకు చేతగాదు. చెప్పిన మాటల్ని పూర్తిగా వినకుండానే లేచి గబగబా గేటు దాటి పోయాడు. సత్యం అతనెళ్ళినవైపే శూన్యాన్ని చూస్తూ ఆలోచనల్లో పడ్డాడు. లోపలి నుండి జానికి, వులుపుతో పుస్తకం తీసుకొని లోపలి కెళ్ళాడు సత్యం. చల్లని వెన్నెల కిరణాల వెలుగుల్లో చెట్టు మీద పకులు బంగారపు తీగల్లా మెరుస్తున్నాయ్. జానకి హృదయం పుప్పొంగిన ఆనంద సాగర కెరటంలా వుంది. తను కలలు గన్న జీవిత సౌభాగ్యాన్ని, తన్ను పెంచి పెద్దచేసిన అన్నయ్య సమక్షంలో అతని పూర్తి అంగీకారంతో నిర్మించు కొంటుంది. సామాన్యమైన స్త్రీ జీవితంలో ఇంతకంటె కోరుకోగలది, కోరుకోవాల్సినది మరేది లేదు.

"అన్నయ్యా సరోజ ఆఫీసు నుంచి వచ్చి వుంటుంది. దానికి విషయం చెప్పి రేపు రిజిష్టాఫీసుకు రమ్మని చెప్పి వస్తాను అంటూ బయట కెళ్ళింది జానకి. సరోజ, జానకి కలిసి స్కూలు ఫైనల్ దాకా చదువు కున్నారు. తరువాత సరోజ టైప్ రైటింగు పాసయ్యిందు పాసై ఉద్యోగంలో చేరింది: జానకి కాలేజీలో చేరి పి. యు సి. పూర్తిచేసి ఇప్పుడు బి. యస్: సి. లో చేరింది. అయినా ఇద్దరిమధ్యా పెనవేసుకు పోయిన, స్నేహలత మరింత ఆప్తులుగా చేసింది. ఆ ఆత్మీయతతోనే సరోజ జానకిమధ్య రహస్యాలకు తావులేకుండా పోయింది. జానకి రాముల మధ్య ప్రేమ వ్యవహారం మొదటి నుంచీ సరోజకు తెలుసు. రాము ఆఫీసులో పనిచేస్తూ వుంటాడు, అసలు వాళ్ళిద్దరి పంచయం సరోజ వల్లనే జరిగింది. సరోజను చూడటానికి వచ్చినప్పుడల్లా జానకి రామును చూసి వస్తూ వుండటం సరోజ మొదట్లోనే గమనించింది.

గేటు తీసుకొని బయట కడుగు పెట్టిన జానకి ఎదురుగా అరుగు మీద కూర్చుని దీర్ఘంగా ఆలోచిస్తున్న శంకర్ ని చూసి

"ఏమిటి శంక గారు ఎప్పుడు రావటం, ఏదోగంభీరంగా ఆలోచిస్తున్నారు'' అంది.

"ఏం లేదు ఇవ్వాళే వచ్చాను. ఇంటి దాకనే మీ అన్నయ్యను కలిశాను'' ముక్తసరిగా వున్నాయ అతని మాటలు.

అలాగా నాకు తెలియదండి నేను చూడనుకూడ లేదు కనీసం అన్నయ్య కూడ మీరొచ్చినట్లు చెప్పనేలేదు'అంది మౌనంగా వుండిపోయిన శంకర్ ని చూస్తూ

'ఏమైనా చెప్పారా' సిగ్గుపడుతూ అడిగింది

"చెప్పాడు ఎవర్నో ముక్కూ ముఖం తెలియని వాడ్ని అందులోనూ ఓ గుమాస్తాగాడిని ప్రేమించి పెళ్ళి చేసుకోబో తున్నావటగ? మీ అన్నయ్య గారుకూడ అంగీకరించారటగ?" ప్రతి మాటా ఒత్తి పలుకుతూ, సాధ్యమైనంత వ్యంగ్యంగా అన్నాడు.

"మీరు సరిగ్గా తెలుసుకో లేదనుకుంటాను. అతను ముక్కూ ముఖం

తెలియని వాడేం కాదు. ఇతన్ని గూర్చి తెలుసుకోకుండా, అతనెవరో తెలుసుకోకుండా ఎలా ప్రేమించానను కుంటున్నారు.''

అంటే నీ ఉద్దేశం అమెను పూర్తిగా చెప్పనివ్వకుండానే మధ్యలో అందుకున్నాడు

నా కతను బాగా తెలుసు అతన్ని గూర్చి మీకు తెలిసిందీ చాలా తక్కువ దృఢంగా అంది

మరి నాకెప్పుడూ చెప్పలేదే? అధికారిలా ఉంది ఆయన స్వరం తప్పకు క్షమాపణ చెప్పాలన్నట్లున్నాయా మాటలు.

చెప్పాల్సిన అవసరం లేదు గనుక నిర్లక్ష్యంగా చెప్పింది.

మోసం వచ్చి మోసం నన్నిట్లా దగా చేస్తావనుకోలేదు కోపంతో వూగిపోయాడు శంకర్.

మోసమా, ఇందులో దగా చేసిందేముంది. నాకు నచ్చిన వ్యక్తిని, నను మెచ్చిన వ్యక్తిని ప్రేమించాను ఇందులో ఇతరులకు చేసిన మోసం ఏముంది అయోమయంగా అంది.

కాదా, నాతో ఇంతకాలం చనువుగా తిరిగి ఈ రోజు ఇంకొకడ్ని ప్రేమించాననటం న్యాయమా? వాస్తవం అనడం చాలన్నట్లున్నాయా మాటలు

చనువుగా తిరిగినంత మాత్రాన విపరీతార్థాలు తీసుకోవటం భావ్యమా అయినా నేనెన్నడూ మీతో కలిసి ఎక్కడికి రాలేదు. కేవలం అన్నయ్య మిత్రులుగా మిమ్మల్ని గౌరవించాను ఆ గౌరవంతోనే మీతో చనువుగా మాట్లాడాను దాన్ని మీరు అపార్థం చేసుకున్నారు తప్పు నీదే నన్నట్లుందామె వైఖరి.

చూడు జానకి నిన్ను గాఢంగా ప్రేమించాను నీతోనే నా జీవితం అనుకున్నాను నా జీవిత నౌకకు చుక్కానివని భ్రమించాను కలల్లో ఎన్నో ఆశా సౌధాలు నిర్మించుకొన్నాను బాగా ఆలోచించు జానకీ, ఇప్పటికి మాత్రం మించిపోయిందేముంది? ఎలాగైనా ఒప్పించాలనే పట్టుదలతో చెప్పాడు.

ఆలోచించటానికేముంది తొందరపడ్డావ్ శంకర్, ఏరోజైనా నీ కిలాంటి అభిప్రాయమున్నదని చెబితే పరిస్థితులు ఈ విధంగా మారేవి కావేమో ఎదుటివాళ్ళ అభిప్రాయాలు తెలుసుకోకుండా మీరే నిర్ణయానికి రావటం నా తప్పు కాదు నేను ఆలోచించి మనసు మార్చుకోవలసిన అవసరం కూడలేదిందులో తన నిర్ణయానికి తిరుగులేదనట్లుందా మెధోరణి

జానకీ గిన్ను కాదని నువ్వెప్పుడు సుఖపడలేవు బాగా మరోసారి ఆలోచించు ఒక్కసారి నీ నిర్ణయాలన్ని నిశితంగా పరిశీలించుకో నీకంటె చదువులోను, అందంలోనూ తక్కువైన రాముని ప్రేమించటంలో నీ అభిరుచేమిటో వింతగా వుంది గుమాస్తాగాడి సంపాదనతో నీవేం సుఖపడతావు నిద్ర లేచినది మొదలు పడుకోబోయే వరకు దరిద్రపు నీడలు వెంటాడుతాయి తిండీ, బట్టా అనేక సమస్యలతో సతమతమైపోతావు అతనికొచ్చే ముష్టి రెండు వందల రూపాయల జీతంతో నిన్ను చక్కగా పోషించలేడు నిత్యం దరిద్రంతో పెనుగులాట తప్పదు షష్టుతే దీన వదనాపైన సలు పెట్టి పూలు కూడ కొనలేని నిర్భాగ్యపు బ్రతుకౌతుంది నీది నా మాట విని మనసు మార్చుకో నేనిప్పుడు నెలకు ఆరువందల దాకా సంపాదిస్తున్నాను ఇంకా ఎక్కువ వచ్చే అవకాశాలు వున్నాయి హాయిగా కాలుమీద కాలు వేసుకొని, దొరసానిలా బ్రతుకు సాగించవచ్చు నీ విలాసాలకు విహారాలకు అడ్డుండదు కోరింది అనుక్షణం నీ కళ్ళముందు ప్రత్యక్షమౌతుంది జీవితంలో చీకూ చింతా అనే మాటలే వినిపించవు సంఘంలో నీ హోదా పెరుగుతుంది నిన్ను పదిమందీ గొప్పగా చెప్పుకుంటారు ఉత్సాహంగా చెప్పుకు పోతున్న శంకర్ని మధ్యలో ఆపి

మహానుభావా నేనేం చిన్న పాపాయినిగాదు మంచేదో, చెడేదో తెలుసుకోలేనంత పిచ్చిదాన్ని కాదు నామార్గమేదో నాకు బాగా తెలుసు దయచేసి ఇక నన్ను అనవసరంగా రెచ్చగొట్టకండి పౌరుషంగా అంది

జానకీ నన్ను కాదన్నావో నన్ను ఏదో అనబోయాడు

ఏం బెదిరిస్తున్నావా? వ్యంగ్యంగా అంది

కాదు హెచ్చరిస్తున్నాను జవాబిచ్చాడు

తెలుస్తూనే వుంది మరింత వ్యంగ్యంగా అంటూ అక్కడ నుండి వడివడిగా నడుస్తూ ముందు వెళ్ళిపోయింది

చూస్తావుగా చూసి అనుభవిస్తావ్ అంటూ లేచినలబడ్డాడు జానకి వెళ్ళినవైపే చూస్తూ పెదాలు కొరుక్కున్నాడు సిగరెట్ తీసి వెలిగించాడు సగం వరకూ కాలిన సిగరెట్ను క్రింద పడేసి బూటు కాలుతో నలిపేశాడు అక్కడ నుండి వెళ్ళాడు శంకర్

★ ★ ★

నెలలు రోజుల్లా, రోజులు గంటల్లా గంటలు నిమిషాల్లా, నిమిషాలు సెకం

[సశేషము]